# మీకు తెలుసా?

మీరు కంప్యూటరు సాఫ్టువేర్ రంగములో ఉంటే, UNIX command prompt దగ్గర cal 9 1752 అని type చేసి, <Enter> ఇచ్చి చూడండి. ఆశ్చర్యపోతున్నారా?

ఒకవేళ మీకు UNIX గురించి తెలియక పోతే, క్రింద చూడండి.

September 1752
S M Tu W Th F S
      1 2 14 15 16
17 18 19 20 21 22 23
24 25 26 27 28 29 30

అవునండి మీరు చూస్తున్నది నిజమే. 3 నుండి 13 వరకు తేదీలు గల్లంతు అయిపోయాయి. కాని ఇది P.C. Sarkar లేదా B.V. Pattabhiram మేజిక్ మాత్రమూ కాదు. అలాగని సెప్టెంబరు 11 ని తెలియబరుస్తూ సెప్టెంబరులో 11 రోజులు మాయమూ కాలేదు. మరి ఏమిటి కథ?

ఈ సమయములో ఇంగ్లండు రోమను జూలియను క్యాలండరు నుండి గ్రెగోరియన్ క్యాలండరుకు మార్పు చేసింది. ఇంగ్లండు ప్రభువు 1752 సెప్టెంబరు నెలలో 11 రోజులూ తుడిచి వెయ్యమని ఆజ్ఞాపించాడు. రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా?

ఆ నెలలో పనివారికి 11 రోజులు పని చెయ్యకపోయినా నెల జీతం ముట్టిందట. బహుశా paid leave అనేది ఇక్కడే పుట్టిందేమో.

మనకీ ఇలాంటి paid vacation కావాలని అనుకుంటున్నారా? ఇప్పటికే రోజుకు 24 గంటలు సరిపోక సతమతమవుతున్న (మా లాంటి)వాళ్ళకి కోపమొస్తుందండోయ్! కలికాలము చూస్తూనే వున్నాము కదా! రోజులు నిముషాలలాగ గిర్రున తిరిగేస్తున్నాయి.గిర్రున తిరగడమంటే గుర్తుకు వచ్చింది. వెనకటికి ఓ రాజకీయనాయకుడు అబద్దాలమీద బతికేస్తూ వుండేవాడట. నిజము చెప్పటము చాలా అరుదుగా జరిగేదన్నమాట. అతను జన్మానంతరమున నరకానికి పోయాడట. నరకములో అడుగుపెడుతూ అక్కడ వున్న గడియారాలని చూసి విస్తుపోయాడట. బహుశా అవి ఒక్కొక్క దేశ కాలమానమేమో అనుకున్నాడు. కాని ఎక్కడా దేశాల పేరు కనిపించకపోతే అక్కడి బటుని అడిగేడట సందేహ నివృత్తి కోసము. అయితే ఆ బటుని సమాధానము వలన ఆ రోజు నరకానికి రావలసిన వారి అబద్దాల మీటరుగా అర్థం చేసుకున్నాడు. కాని తన పేరు ఎక్కడా కనిపించకపోయే సరికి కాస్తంత అనుమానముగా అడిగాడు "మరి నా మీటరు ఎక్కడా?" అని. పైన గిరగిరా తిరుగుతున్న పంకాను చూపించి "అదే నీ మీటరు, బహుళ ప్రయోజనముగా ఉంటుందని అక్కడ పెట్టారు" అని చెప్పాడట. ఇంతకీ ఇది ఎందుకు వచ్చిందంటే చేసే పనికి బహుళ ప్రయోజనము ఉండాలి. ఎప్పుడు పడితే అప్పుడు paid vacation అంటూ పోతే తరువాత అదీ వెగటు అయిపోతుంది.